https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 సోమవారం అక్టోబర్ 02-2023 https://vijayamdaily.com



- కాంగ్రెస్ పై విమ్మర్శలు చేసే హక్కు నీకు ఉందా..?
- కాంగ్రెస్ లేకపోతే నువ్వు, మీ అయ్య ఎక్కడేండేవారు..?
- తెలంగాణ రాష్ట్రంలో కేటీఆర్ పార్టీ ఆవగింజంత
- మీ భాషా ప్రవర్తన ఇకనైనా మార్చుకోండి
- పదేళ్ల పరిపాలనలో బహాళ ప్రాజెక్టు ఒకటైన కట్టారా
- గృహ నిర్బంధం చేసి మైక్ ఉందని నోటికి వచ్చి మాట్లాడి వెళ్లిపోతే ఎలా?
- అడిగితే కేసులు. ప్రశ్నిస్తే వేధింపులు. ఇదేనా మీ బంగారు పాలన?
- సంపద అంతా ఏం చేశారు? ఎటు పోయింది?
- మంత్రి కేటీఆర్ ను ప్రశ్నించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



# కేటీఆర్ నోరు జాగ్రత్త



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మైకు ఉంది కదా..? అని కాంగ్రెస్ పార్టీపై ఇష్టానుసారంగా మాట్లాడితే బాగుండదని, సహించేది లేదని, మంత్రి కేటీఆర్ తన నోరు జాగ్రత్త గా ఉంచుకోవాలని, జాగ్రత్తగా మాట్లాడాలని, లేకుంటే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క సూచించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేటీఆర్... కాంగ్రెస్ పై అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని, మీ భాషా ప్రవర్తన ఇకనైనా మార్చుకోవాని హితవు పలికారు. కేటీఆర్... మీ కంటే మేము మీరు వాడే భాషను ఎక్కువగా ఉపయోగించగలం, మాట్లాడగలం, కానీ మా పార్టీ మాకు వింగిత జానాన్ని నేర్పిందదని, సభ్యత సంస్కారం అడ్డు వస్తుందన్నారు.

మీగతా వివరాలు 2లో..

## పార్టీని నడపలేని దద్దమ్మ రాహుల్ గాంధీ

- ఆదర్శ పాలన అందించే ప్రభుత్వానికే సలహాలిస్తారా..?
- కాంగ్రెస్ పై మండిపడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- కేసీఆరే మనకు గ్యారెంటి.. బీఆర్ఎస్ ప్రభుత్వమే మనకు వారెంటీ.
- మండలంలో ప్రతి పథకం ద్వారా నిధులు కుమ్మరించి అభివృద్ది చేసిన
- పథకాలు అమలు చేయాలంటే దమ్ము, ధైర్యం ఉండాలి
- రఘునాథపాలెం మండలంలో వేయ్యికొట్లతో అభివద్ది పనులు
- స్పష్టం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 7లో..

(రఘునాథపాలెం-విజయం న్యూస్)

కాంగ్రెస్ పార్టీని నడపలేక, చాతగాని తనంతో అధ్యక్షపదవికి రాజీనామా చేసి విదేశాలకు పరారైన దద్దమ్మ రాహుల్ గాంధీ అని, దేశానికే ఆదర్శనీయ మైన పథకాలను అందిస్తూ ప్రజారంజక పరిపాలన చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమ్మర్శించారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో రూ.1.10కోట్లు, కోటపాడు గ్రామంలో రూ.1.32కోట్లతో మొత్తం రూ.2.42కోట్లతో ఎర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.చిమ్మపుడి, కోటపాడు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున మంత్రి పువ్వాడకు

## అధైర్యపడకండి.. నేనున్నా..!

- రాబోయే అధికారం మనదే.. అందరి ఆటలను కట్టిపడేస్తాం
- ఇందిరమ్మ రాజ్యం కావాలా..? ఇంటి రాజ్యం కావాలా...?
- దోపిడి,దొరల పాలన కావాలా..? పేదల పాలన కావాలా..?
- ప్రజలకు ఏ ప్రభుత్వం కావాలో ఆలోచించుకొండి
- ప్రజలను కోరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- జీళ్ళచెరువు గ్రామంలో భారీ ర్యాలీ..పూలవర్షం 6లో..



# కేటీఆర్ నోరు జాగ్రత్త

(మొదటిపేజీ తరువాయి..)

కేటీఆర్ చదువుకున్న వ్యక్తి, కొంచెం ప్రపంచ జ్ఞానం తెలిసిన వారు, సంస్కారయుక్తంగా మాట్లాడుతారని నిన్న ఖమ్మం వచ్చినప్పుడు ఆశించాం కానీ ఆయన భాష సంస్కార యుక్తంగా లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 150 సంవత్సరాలు నిండిన కాంగ్రెస్ పార్టీ కి వారంటీ లేదంటా..? ముసలి నక్క ఏం చేస్తుందని మాట్లాడతారా..? ఇదేనా మీ సంస్కృతి, సంప్రదాయం అని ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడంది ఏం భాష? అది ప్రజాప్రతినిధులు మాట్లాడే బాషేనా..? అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఖమ్మం వచ్చి మీటింగ్ పెట్టిన మీరు ప్రజలకు ఏం చేస్తారు? మీ విధానాలు ఏంటి? ఏం చేయబోతున్నారు? చెప్పాలి కదా..? ఎందుకు ప్రజలకు చెప్పలేకపోయారని ప్రశ్నించారు. అలాంటివి చెప్పకుండా అనవసర భాషను ప్రయోగించి సంస్కారం పోగొట్టుకున్నారని యద్దేవా చేశారు. ఖమ్మం పర్యటన చేయడానికి మీకు భయం పట్టుకున్నది అందుకనే విపక్ష పార్టీల నాయకులను పోలీసు లతో ముందస్తు గృహనిర్బంధం చేయించి, నువ్వు ఒక్కడివే పోలీసుల మధ్యన పర్యటన చేయడం నీకు ఎంత భయం ఉందో ప్రజలందరికి కనిపించిందన్నారు.

– 50ఏళ్లు మీరు పరిపాలించుంటే..? : భట్టి

మీరు పాలనలో ఇన్నాళ్లు ఉండి ఉంటే నువ్వు ఖమ్మం రావడానికి ఎద్దుల బండిలో నెల రోజులు పట్టేదని విమర్శించారు. పదేళ్లలో ఒక్క రోడ్డునైనా మీరు బాగు చేశారా? అని ప్రశ్నించారు. పదేళ్ల పరిపాలనలో బహుళ ప్రాజెక్టు ఒకటైన కట్టారా? ప్రజలకు పనికొచ్చే పరిశ్రమలు పెట్టారా? ఇరిగేషన్ ప్రాజెక్టు ఒకటైన పూర్తి చేశారా? ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేశారా? సంపద అంతా ఏం చేశారు? ఎటు పోయింది..? అని సీఎల్పీ నేత భట్టి ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు వచ్చిన రోడ్డును అడిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏం చేసిందో... ఏంటో చెప్పుద్దన్నారు.

– కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో..? విను..? : భట్టి

గుండు సూది ఉత్పత్తి చేయలేని దేశాన్ని చంద్రమండలానికి రాకెట్లు, శాటిలైట్స్ పంపించి స్థాయికి అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ అని సూచించారు. అమెరికాతో సైన్స్ లో పోటీపడి స్థాయికి దేశాన్ని అత్యున్నత స్థానానికి తీసుకెళ్ళింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ప్రపంచం తో పోటీపడే విధంగా కంప్యూటర్ విప్లవం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అమెరికా అగ్రరాజ్యంలో ఉన్న ఐటీ కంపెనీలకు సీఈవోలుగా నేడు భారతీయులు ఉన్నారంటే దానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ కొనియాడారు. తినడానికి తిండి దొరకని కరువు పరిస్థితుల నుంచి దేశంలో ఆకలి చావులు లేకుండా చేయడానికి హరిత విప్లవం తీసుకువచ్చి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి ప్రపంచానికి ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకువెళ్లింది కాంగ్రెస్ పార్టీ కదా..? అని ప్రశ్నించారు. శ్వేత విప్లవం, నీలి విప్లవం పంచవర్ష ప్రణాళికలు మిశ్రమ ఆర్థిక విధానాలు తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దేశ సంపద ప్రైవేటు వ్యక్తులకు వెళ్లకుండా కాపాడి, సంపద ప్రజలకు చెందే విధంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని సంతోషంగా చెప్పారు. దేశంలో భూ సంస్కరణలు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, మీ లాంటి దొరలు భూములను గుప్పెట్లో పెట్టుకొని ప్రజలను పీడిస్తూ బాంచెన్ దొర అని పీడిస్తుంటే, అది కాదు సమాజానికి కావాల్సింది, దొరలు గుంజుకున్న భూములను పేదలకు పంచి భూములపై వాటా కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఉత్పత్తి రంగాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లింది కాంగ్రెస్ పార్టీ బ్యాంకులను జాతీయ చేసి గొంగడి వేసుకున్న వారు సైతం బ్యాంకు మెట్ల ఎక్కి రుణాలు పొందే విధంగా చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా..? అని ప్రశ్నించారు. 20 సూత్రాలు తెచ్చి పేదల బతుకుల కావలసిన అవసరాలు తీర్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈరోజు దేశం సుభిక్షంగా సైన్స్, టెక్నాలజీ విద్యా వ్యవస్థలు ఇరిగేషన్ ప్రాజెక్టులు ట్రిబుల్ ఐటీ, సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ వేసిన పునాదులు కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మీలాగా నియంతృత్వంగా వ్యవహరించి ఉంటే రాజకీయంగా మీలాంటి వాళ్ళు ఈ దేశంలో పుట్టి ఉండే వారే కాదని స్పష్టం చేశారు. ప్రశ్నించే ప్రజలు ఉండాలి. ప్రజాస్వామ్యం ఉండాలి. అని కోరుకునేది కాంగ్రెస్ పార్టీ అని, ప్రశ్నించేవారిని కేసులు పెట్టాలి..జైల్లో పెట్టాలని కోరుకునేది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. అధికారాన్ని అడ్డుగా పెట్టుకుని పోలీసులను బానిసలుగా చేసుకుని ప్రశ్నించే గొంతుకులను అణిచివేయాలనుకునే సంస్కృతి మీది కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఇచ్చే వినతులను చదివి సమాధానం చెప్పే ధైర్యం ఉండాలి, అది కాంగ్రెస్ నాయకులకు మాకు ఉంది.. మీకు ఎందుకు ఉండటం లేదని ప్రశ్నించారు. ప్రజల నుంచి వినతులు తీసుకునే ధైర్యమే లేకపోతే ఎలా కేటీఆర్..? అంటూ సూటిగా ప్రశ్నించారు. గృహ నిర్బంధం చేసి మైక్ ఉందని నోటికి వచ్చి మాట్లాడి వెళ్ళిపోతే ఎలా..? నోరు ఉంది కదా..?అని ఇష్టానుసారంగా మాట్లాడితే సమాజం ఊరుకోదన్నారు. పోలీసులు, మిగతా ప్రభుత్వ వ్యవస్థలు ప్రజల ధన మాణ ప్రాణాలు కాపాడటానికి ఉండాలే తప్ప మీకు రక్షణ ఇవ్వడానికి కాదని ప్రశ్నించారు. మీరు చేసిన తప్పిదాల వల్ల ప్రజలు ఆగ్రహం నుంచి తప్పించుకోవడానికి పోలీసులను అడ్డుగా పెట్టుకోవడం మీకు మంచిగా అనిపిస్తుందా..? అని ఎద్దేవా చేశారు. ఈ పది సంవత్సరాల పాలనలో వ్యవస్థలు కూల్చారు. సంస్థలను నాశనం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ప్రజల ఆస్తులను అప్పనంగా అమ్మేస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాలు అమ్ముతున్నారు. అడిగితే కేసులు. ప్రశ్నిస్తే వేధింపులు. ఇదేనా మీ బంగారు పాలన?అని మంత్రి కేటీఆర్ ను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. కేటీఆర్ ఇకనైనా మీ భాష మార్చుకోండి, అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదు, మీ భాష మీ ప్రవర్తన ను ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హితవుపలికారు.

తెలంగాణలోని 80 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ను ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు భయపడిపోయి వారంటీ లేదంటున్న కేటీఆర్, బిఆర్ఎస్ పాలకులకే రాష్ట్రంలో ఇక వారంటీ లేకుండా ప్రజలు చేస్తారని జోస్యం చెప్పారు. దళితులకు మూడెకరాలు, దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో వారంటీ లేకుండా ప్రజలు చేయబోతున్నారని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలు ప్రకటించడానికి ముందే మేధో సంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వం సమిష్టిగా కూర్చొని బడ్జెట్ పై లెక్కలు వేసి లోతైన అధ్యయనం చేసిన తర్వాతనే అమలుకు సాధ్యం కాబట్టే ఆరు గ్యారెంటీలు ప్రకటించామన్నారు.

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజలకు చెందడానికి ఇష్టపడని బిఆర్ఎస్ పాలకులు కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రం తెచ్చుకున్నదే ప్రజలు బాగుపడాలని, అందుకే ప్రజల సంపద ప్రజలకు చెందడానికి ఈ ఆరు గ్యారంటీలు ప్రకటిస్తే మీకు కలుగుతున్న బాధ ఏంటో సూటిగా చెప్పండని ప్రశ్నించారు. ఎన్ని మీటింగ్లు పెట్టిన పోలీసులతో ఎంత నిర్బంధం చేసిన ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు. బిఆర్ఎస్ పాలకుల బెదిరింపులకు ప్రజలు భయపడరని అన్నారు. గొర్రెల వద్ద తోడేళ్లను కాపలా పెట్టినట్టు అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నామని, తెలంగాణ ప్రజలు కేటీఆర్ కు గొర్రెలు, మేకల్లా కనిపిస్తున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన యోధులు, తెలివైన ప్రజలను గొర్రెలు మేకలతో పోల్చిన మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు లకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేటీఆర్ పార్టీ ఆవగింజంత. దేశంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద పార్టీ అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ తో కాంగ్రెస్ ను పోల్చితే ఎట్లా? ఏ రాష్ట్ర అవసరాలు ఆ రాష్ట్రానికి ఉంటాయి. అక్కడి ప్రజల అవసరాలకు అనుగుణంగానే పరిపాలన చేయాలని, బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హెడ్ క్వార్టర్ హైదరాబాద్ ప్రగతి భవనే కదా! అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను వారి ఎమ్మెల్యేలు ప్రకటిస్తున్నారా..? లేక వారి సొంతంగా నియోజకవర్గ కేంద్రాలలో నిర్ణయాలు తీసుకొని ప్రకటిస్తున్నారా..? ఈ మాత్రం అవగాహన లేకుండా విమర్శలు చేయడం విచారకరమన్నారు. గత ఎన్నికల అప్పుడు వివిధ రాష్ట్రాలకు డబ్బులు పంపించిన చరిత్ర మీకు ఉంది కాంగ్రెస్ కు ఆ చరిత్ర తెలియదన్నారు. కాంగ్రెస్ వ్యక్తుల చుట్టూ తిరుగదు. సిద్ధాంతం, పార్టీ, చుట్టూ తిరుగుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను చూసి ఓట్లు వేస్తారు. ఎవరో ముఖ్యమంత్రి అవుతారని ఓట్లు వేయరు. ప్రజలను అపహాస్యం చేసే పని కాంగ్రెస్ ఎప్పటికీ చేయదు, చేవెళ్ల డిక్లరేషన్ లో తమ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే దళిత కుటుంబాలకు 15 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం బడ్జెట్లో 30% నిధులను దళిత, గిరిజనులకే కేటాయించి ఖర్చు పెడితే మేము ప్రకటించిన వాటికి నిధుల సమస్యనే ఉండదన్నారు. ప్రతి అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పది మందికి పైగా ఆశావాహులు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కొత్త, పాత కలయిక, పార్టీకి లాయల్టీ, సామాజిక న్యాయం అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ స్క్రీనింగ్ కమిటీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ లోతైన చర్చ చేసిన తర్వాత అభ్యర్థులను ఎంపిక చేస్తుంది అధిష్టానం త్వరలో ప్రకటిస్తారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం భావజాలం నమ్మి సేవ చేసిన వారిని ఎవరిని పార్టీ వదులుకోదు. వారిని గౌరవిస్తాం. సముచిత స్థానం కల్పిస్తాం. దేశంలో మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఏర్పాటు చేసిన కూటమిలో ఉన్న వామపక్షాలతో రాష్ట్రంలో ఎన్నికల పొత్తుల గురించి చర్చలు జరుగుతున్నాయి. భావ సారూప్యత కలిగిన పార్టీలు కాంగ్రెస్తో కలిసి వచ్చే పార్టీలతో కచ్చితంగా పొత్తులు పెట్టుకుంటామన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లోకి వెళ్లకుండా ఉండటానికి సీఎం కేసీఆర్ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించారు కానీ కాంగ్రెస్కు అలాంటి సమస్య లేదు.

ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కాంగ్రెస్ పార్టీ ముందస్తుగానే అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేస్తున్నది. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిసిసి సభ్యులు మహ్మద్ జావేద్, పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా కిసాన్ కాంగ్రెస్, మైనారిటీ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మద్ది వీరారెడ్డి పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్సీ ఇన్చార్జ్, ఖమ్మం నగరం,కార్పోరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్సీ ఇన్చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్సీ ఇన్చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్సీ ఇన్చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# మదన్ లాల్ గెలుపే.. వైరా అభివృద్ధికి మలుపు

- కారేపల్లిలో ఎంపీ నామ ఎన్నికల నగారా
- అంతా సమన్వయంతో సమైఖ్యంగా ఎన్నికలను ఎదుర్కొందాం
- ప్రతి బూత్‌లో మంచి మెజార్టీ రావాలి
- గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగొద్దు
- ఆరు గ్యారంటీలు వారి పాలిత రాష్ట్రాల్లో జాడే లేవు
- అంతా ఒక్కటిగా కదులుదాం...విజయం సాధిద్దాం
- సింగరేణి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో వైరా నియోజకవర్గ ఇంచార్జి, ఎంపీ నామ నాగేశ్వరరావు ఎన్నికల నగారా





**కారేపల్లి, అక్టోబర్ 01(విజయంన్యూస్):** రానున్న ఎన్నికలను అంత ఈజీగా తీసుకోవద్దు... అందరూ సమైక్యంగా సమన్వయంతో ఎన్నికల కదన రంగంలోకి దూకి, అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సింగరేణి మండల కేంద్రంలో ఆదివారం పార్టీ మండల నాయకులు , కార్యకర్తల ముఖ్య సమావేశంలో ఎంపీ నామ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడి, ఎన్నికల నగారా మోగించారు.నేనున్నా.. ఏ ఇబ్బందీ లేదు.. అందరం సమన్వయంతో ఐకమత్యంతో ముందుకు సాగి జిల్లాల్లో అన్ని సీట్లు గెలిపించుకుందామని నామ పేర్కొన్నారు. ప్రతి బూత్ లో మంచి మెజార్టీ వచ్చేలా శ్రమించాలన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థి కి ఓటు వేస్తే కేసీఆర్ కు వేసినట్లేనని అన్నారు. ఇంతకుముందు జరిగిన పొరపాట్లు ఈ సారి జరగకుండా చూసుకోవాలన్నారు.రానున్న ఎన్నికలు ఎంతో కీలకమని, క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ సైనికుల్లా కలసి కట్టుగా పని చేయాలని ఉద్బోధించారు. ఈ ఐదేళ్లలో ఎన్నడూ కనిపించని వారు ఇప్పుడొచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు.. ఆరు గ్యారంటీలు అంటూ ప్రజల్ని బురిడీ కొట్టిస్తున్నారని, వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో వాటి అడ్రస్ లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు లో లేవన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం కింద లబ్ధి పొందుతూనే ఉన్నారని అన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం చరిత్ర అన్నారు. రైతు బిడ్డగా గ్రామాల్లో కష్టాలు దగ్గరగా చూశాను.. తాగు, సాగు నీరులేక అప్పులతో ఆత్మ హత్యలు పరంపరను ఈ కళ్ళతో చూశానన్నారు . నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా పురోగమి స్తుందన్నారు.రైతు బంధు ఒక చరిత్ర అని, రైతుల ఖాతాల్లో రూ.75 వేల కోట్లను జమ చేయడంఅత్యద్భుతమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ దిశా నిర్దేశాన్ని సఫలం చేయా లన్నారు. ఆ రెండు పార్టీల వల్ల అయ్యేదేమీ లేదన్నారు. అందరం మాటల్లో కాకుండా చేతల్లో చూపించి, పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించు కుందామన్నారు.పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మదన్ లాల్ గెలుపే పార్టీ గెలుపు అన్నారు. ప్రతి బూత్ లో వచ్చే మెజార్టీనే ఆయా నాయకుల గౌరవం ఇనుమడిస్తుందని, పార్టీ గుర్తింపు లభిస్తుందన్నారు. అంతా ఒక్కటి గా కదులుదామని మధు, అభ్యర్థి మదన్ లాల్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలు, బూత్ లు వారీగా ఎంపీ నామ నాగేశ్వరరావు స్వయంగా సమీక్షించి, ఎన్నికలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు కారేపల్లి లో టాప్ లేని ఎన్నికల రథం పై ఎక్కి, జనాలకు అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు.భారీ ర్యాలీ కి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నామ పూలమాల వేసి,నివాళి అర్పించారు. ర్యాలీలో మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నామ కు ఘన స్వాగతం పలికారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉమా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్,ఎమ్మెల్సీ తాతా మధు , పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు,నాయకులు వాంకుడోత్ జగన్ నాయక్, రావూరి శ్రీను, ముత్యాల సత్యనారాయణ,తోటకూరి పిచ్చయ్య, వీరన్న,దుగ్గినేని శ్రీనివాసరావు, ధరావత్ మంగీలాల్ ,జడల వెంకటేశ్వర్లు, నర్సింగ్ శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, అడ్డగోడ ఐలయ్య, తోటకూర రాంబాబు, గౌస్ ఉద్దీన్, బత్తుల శ్రీనివాసరావు, పాండ్యా నాయక్, రంగారావు, జడల వసంత,హనుమకొండ రమేష్, భాగం నాగేశ్వరరావుతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ గెలిచేది నేనే..



**(ఖమ్మంకార్పోరేషన్-విజయంన్యూస్)** రాబోయే ఎన్నికల్లో ఖమ్మం ఎమ్మెల్యేగా మళ్లీ గెలిచేది నేనేనని, ఖమ్మం నియోజకవర్గ ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారని, సరైన సమయంలో ప్రజలందరు సమయస్ఫూర్తిని ప్రదర్శించి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తారనే నమ్మకం నాకు ఉందని రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం నగరం 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ లో మున్సిపల్ సాధారణ నిధులతో ఏర్పాటు చేసిన పార్క్, ఓపెన్ జిమ్, సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. అనంతరం శ్రీరాం హిల్స్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. మళ్ళీ గెలిచిన మిగిలి ఉన్న పనులు కూడా సమగ్రంగా పూర్తి చేస్తానని హామీనిచ్చారు. ఒకప్పుడు నగరానికి దూరం ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలని నేడు నగర నడి బొడ్డుగా మారిందన్నారు. అది కేవలం ఇక్కడ జరిగిన అభివృద్ధే కారణమని, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్, రోడ్డు విస్తరణ, దంసలాపురం ఆర్ఓబీ ప్రధాన కారణమన్నారు. ఇంత ప్రగతి సాధ్యం అయింది అంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే జరిగిందని, రూ.వేల కోట్ల నిధులు తీసుకురాగలిగామని, ఇంకా తీసుకోస్తామని హామినిచ్చారు. మీరందరూ మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వంను ఆదరించి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని కోరారు. సీఎం కేసీఆర్ ని హ్యాట్రిక్ కొట్టేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చెయ్యాలన్నారు. ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతిభావంతులు.. మీరు అనుకుంటే అయిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహార్, కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణా రావు, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఎసిపి గంటా వెంకట్రావు, జి శ్రీనివాస్, కాటా సత్యనారాయణ బాబ్జీ, కమర్తపు సరిత, సుజాత, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వర రావు, శ్రీరాం హిల్స్, సీనియర్ సిటిజన్స్ ఉన్నారు.



## కమలరాజ్ మాతృమూర్తి మృతికి ఎంపీ నామ నివాళి

**లింగాల కమలరాజ్ ను పరామర్శించిన ఎంపీ నామ**

**(వైరా-విజయంన్యూస్)** వైరా మండలం కొస్టాల స్వగ్రామంలో ఈరోజు జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజ్ మాతృమూర్తి లింగాల కరుణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె మృతదేహాన్ని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు , వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ తో కలసి సందర్శించి , మృతదేహానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించి, సంతాపం తెలిపారు. లింగాల కమలరాజ్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి, భరోసా కల్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని , నామ దైవాన్ని ప్రార్థించారు. నామ తో పాటు రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్, తదితరులు ఉన్నారు.

### ఖమ్మంలో పరామర్శ

ఖమ్మం నెహ్రూ నగర్ లో ఇటీవల మృతి చెందిన ప్రముఖ రిటైర్డ్ లెక్చరర్ సీహెచ్ రాజారావు కు ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి అర్పించి, సంతాపం తెలిపారు. రాజారావు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# కేసీఆర్ లెజెండరీ ఉద్యమ నేత

**ఆ క్యాబినెట్ లో మంత్రి గా ఉండటం నా పూర్వజన్మ సుకృతం.**
**గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటతో పోటీ పడుతున్నాం**
**బుద్ధిజీవులంతా ఆలోచించాలి..బీఆర్ఎస్ ను గెలిపించాలి**
**ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**




**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
కేసీఆర్ లాంటి లెజెండరీ ఉద్యమ నేత.. లెజెండరీ ముఖ్యమంత్రి క్యాబినెట్ లో మంత్రి గా ఉండటం నా పూర్వజన్మ సుకృతమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో ప్రైవేట్ స్కూల్స్ అధ్వర్యంలో నిర్మల్ హృదయ స్కూల్ అవరానంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.. ఉద్యమ నేతనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం గొప్ప విషయమని అన్నారు. ఎమ్మేల్యేగా అయిన నాడు ఏమి లేని ఖమ్మంను నా చేతిలో పెట్టారని, నేను ఎమ్మెల్యేగా అయిన నాటికి ఖమ్మంలో పాత బస్టాండ్, పాట ప్రభుత్వ ఆసుపత్రి, నాలుగు రోడ్లు, ట్రాఫిక్ జామ్ లు.. సరిగ్గా ఒక కుటుంబంతో బయటకి వెళ్లి గడపడానికి ఒక్క ప్రదేశం కూడా లేదన్నారు. మహా అయితే హావేలీ రెస్టారంట్ కు వెళ్లి భోజనం, లేదంటే సినిమా తప్ప ఇతర ఏ ఆహ్లాద ప్రదేశాలు ఒక్కటి అంటే ఒక్కటి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాని నేడు ఖమ్మంలో ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడ పదుల సంఖ్యలో ఆహ్లాదం పంచే పార్కులు, ఆట ప్రదేశాలు, విశాలమైన్ రోడ్లు ఎర్పాటు చేశామన్నారు. ఖమ్మం నగరంలో అనేక చోట్ల పార్కులు, గ్రంధాలయం, ట్యాంక్ బండ్ లో అనేక ఆహ్లాదకర ప్రదేశాలు, త్రాగునీరు కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ లు, ఓపెన్ జిమ్ లు, ఎన్ఎస్పీ కేనాల్ వాకింగ్ ట్రాక్ లు, నూతన బస్ స్టాండ్, సర్దార్ పటేల్ స్టేడియం లో వివిధ ఇండోర్ ఔట్ డోర్ క్రీడా స్టేడియంలు, రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ లు ఇలా అనేక అభివృద్ధి పనులు చేసి మీకు అందించామన్నారు. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయి.. ఖమ్మం అభివృద్ధి కోసం చాలా ఆలోచనలు ఉన్నాయి.. వాటన్నిటిని పూర్తి చేయాలనే తృష్ణతో ఉన్న. మళ్ళీ గెలిచిన తరువాత వాటన్నిటిని కూడా చేసి మీకు అందిస్తామన్నారు. 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో ఖమ్మం నియోజకవర్గంకు మంత్రి పదవి ఎప్పుడూ, ఏ ప్రభుత్వం ఇవ్వలేమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు ఆ అవకాశం ఇచ్చారు.. వారు క్యాబినెట్ లో మంత్రి పదవి రావడం వల్ల నేడు వేల కోట్ల నిధులు తీసుకురాగలిగామని తెలిపారు. మనం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటతో అభివృద్ధి విషయంలో పోటీ పడుతున్నాం.. ఆ స్థాయిలో మనం నిధులు తెచ్చుకొగలిగామని సూచించారు. ఇక్కడ ఎవరికి ఇబ్బంది కలుగకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ.. ప్రజా ప్రయోజనాలను కాపాడుతు ముందుకు సాగుతున్నామని సూచించారు. బుద్ధిజీవులంతా ఆలోచించాలి. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి మళ్ళీ గెలిపించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ నిర్మల్ హృదయ పాఠశాల మ్యానేజ్మెంట్ సాంబశివా రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవి భారత్ రెడ్డి అధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్ శ్రీవిద్య నాగరాజు, బత్తుల మురళీ, గొల్లపూడి రామ్ ప్రసాద్, కేశా వీరన్న, రాంచందర్, టీవీ అప్పారావు, సుధాకర్ రెడ్డి, న్యూ విజన్ ప్రసాద్, శెట్టి భాస్కర్, ఆర్వీఎస్ యాదవ్, పవన్, కిషోర్, సందీప్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# మనం చదువుకున్న పాఠశాల దేవాలయంతో సమానం..

**ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల, శాంతి నగర్ ప్రభుత్వ పాటశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మంత్రి పువ్వాడ..**




**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
మనకు విద్యా బుద్దులు నేర్పి, మనలను ఇంతటి స్థాయిలో ఉంచిన మన పాఠశాల మనకు దేవాలయంతో సమానం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల, శాంతి నగర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వ విద్యార్థి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనం చదువుకున్న బడి.. అమ్మ ఒడి, తెలిసిన గుడి ని ఎప్పుడూ మరచిపోకూడదన్నారు. మనకు ఓనమాలు నేర్పిన పాఠశాలల అభివృద్ధి కోసం మనం తప్పక కృషి చేసి పాఠశాల, కళాశాల అభివృద్ధికి సహకారం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సంస్కృతి విదేశాల్లో బాగా ఉందన్నారు. ఒకానకప్పుడు పాఠశాల, కళాశాల శిధిలాస్థలో ఉన్నది.. దాన్ని చూసినపుడు గుండె ఎక్కడో చివుక్కుమన్నది.. దానికి పూర్వ వైభవం తీసుకురావాలని గత ప్రభుత్వ హయాంలో నాడు విద్యా శాఖ మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి గారి దృష్టికి తీసుకెళ్లి నిధులు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. ఆయన కూడా స్పందించి కొంత నిధులు మంజూరు చేశారు. రెండవ సారి ప్రభుత్వం వచ్చాక మంత్రి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం దానిపై పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి తీసుకెళ్ళి మన ఊరు మన బడి పథకంలో పెట్టీ అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. మన ఊరు - మన బడి పథకం ద్వారా శాంతి నగర్ పాఠశాలకు రూ.2.50కోట్లు, రూ.50లక్షలు బల్లాల కోసం ఇచ్చాం.. పువ్వాడ ఫౌండేషన్ ద్వారా అందించామన్నారు. కళాశాలలో నేడు 700 మంది పై చిలుకు విద్యార్థులు చదువు కుంటున్నరని అన్నారు. పాఠశాలలో నేడు 500 మంది విద్యార్థులు ఉన్నారని, ఒకే ప్రాంగణం లో దాదాపు 1200 మంది విద్యార్థులు చదువుకోవడం గర్వంగా ఉందని.. పాఠశాల, కళాశాల కు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఆ మార్గంలో వెళ్ళినపుడు ఒకలాంటి తెలియని తన్మయత్వం కలుగుతుందని, నేను చదువుకున్న కళాశాల ను చూస్తే గర్వంగా అనిపిస్తుందన్నారు. కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ పువ్వాడ కృష్ణ, టీచర్స్ బోస్ సార్, రాజు సార్, కృష్ణ కుమారి, దొడ్డ వినోద, నాగేంద్రమ్మ, లెక్చరర్స్ నాగభూషణం సార్, అశోక్ బాబు సార్, రామా చార్యులు సార్, వీవీపీ రామా రావు సార్, వీవీఎల్ఎన్ శర్మ, కృష్ణయ్య సార్, కృష్ణ తదితరులను శాలువాతో సత్కరించారు. పూర్వ విద్యార్థి, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు గిరి, అహ్మద్, కలిక్, రాంబాబు, బస్కి నాయక్, భవాని ప్రసాద్, ఏఎస్ నాయుడు, చంద్ర శేఖర్, శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర్లు, గౌస్, పులిపాటి ప్రసాద్, అమంచి సురేష్ తదితరులు ఉన్నారు.



# మీ మోములో చిరునవ్వే కాంగ్రెస్ లక్ష్యం

**- పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**
**- నేలకొండపల్లి మండలంలో పర్యటన**
**- బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం అందజేత**

**(నేలకొండపల్లి-విజయంన్యూస్):**
ప్రతి ఒక్కరి మోములో చిరునవ్వే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని ముజ్జుగూడెం, నేలకొండపల్లి, నాచేపల్లి, అజయ్ తండా, సుర్దేపల్లి, బైరవునిపల్లి, బోదులబండ, మండ్రాజుపల్లి, రామచంద్రాపురం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ, పొంగులేటి శీనన్న తరుపున ఆపదలో అండగా ఉంటాననే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మోసకారి కేసీఆర్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లును సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 70కి పైగా సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని జోస్యం చెప్పారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం ఇలా అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజలో దూసుకువెళ్లడం ఖాయమన్నారు.

# కాంగ్రెస్ దే తెలంగాణ..!



**- నయవంచక బీఆర్ఎస్ పాలకులను ఓడించేందుకు ప్రజల ఉవ్విళ్లూ**
**- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**- పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటన**



**(కూసుమంచి-విజయంన్యూస్):** నయవంచక బీఆర్ఎస్ పాలకులను ఓడించేందుకు ప్రజల ఉవ్విళ్లూరుతున్నారని... పక్కాగా రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు... దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే తెలంగాణలో విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో ఆదివారం పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని... నిరుద్యోగ భృతి ఊసేలేదని... డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చింది లేదని... దళితులకు మూడు ఎకరాల హామీ నెరవేర్చలేదని... వీటితో పాటు ఇంకా ఎన్నో మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అబద్దాపు మాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ అవే మభ్యపు మాటలతో మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొడతామని కలలుగంటున్న బీఆర్ఎస్ పాలకుల కలలు కలలుగానే మిగిలిపోవడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజానీకమంతా కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడెప్పుడు ఓట్లు వేయాలని ఎదురుచూస్తున్నారన్నారు. ఇంకో రెండు నెలలు ఓపిక పట్టండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు వంద రోజుల్లోనే అమలు చేసి చూపెడుతుందని తద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందనే భరోసా ఇస్తూ తన పర్యటనను కొనసాగించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పీసీసీ అధికారప్రతినిధి కొరివి వెంకటరత్నం, మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, రామసహాయం వెంకట్ రెడ్డి, మండల నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, బెల్లంకొండ కిరణ్ కుమార్, అంజిరెడ్డి, తుపాకుల వెంకన్న, భారీ వీరభద్రం, మీరా, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## మంగాపురం గ్రామంలో
# దళిత బంధు సంబరాలు



**తల్లాడ అక్టోబర్ 01 విజయం న్యూస్:** తల్లాడ మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో ఆదివారం దళిత బంధు సంబరాలు గ్రామ సర్పంచ్ వరపర్ల ఉమా, పార్టీ నాయకులు వరపర్ల ఉదయ్, వార్డు మెంబర్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దళితుల అభ్యుదయం జీవనతోడ్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బందు కార్యక్రమంలోని భాగంగా శనివారం సత్తుపల్లి లోని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీర ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న మంత్రి కేటీఆర్ దళిత బంధు సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన అన్ని మండలాలకు దళిత బందును పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నట్టు ప్రకటించి జీవోను విడుదల చేశారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం మంగాపురం పంచాయతీలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పూలు జల్లి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జై కేసీఆర్ జై సండ్ర అంటూ నినాదాలు చేస్తూ స్వీట్స్ పంపిణీ చేశారు. దళిత బంధు అమలులో ప్రత్యేక పాత్ర పోషించి మండలానికి దళిత బంధు రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యేకు పంచాయతీ తరపున సర్పంచ్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరపర్ల ఉమా ఉదయ్, పార్టీ నాయకులు వరపర్ల ఉదయ్, కార్యదర్శి రమేష్,వార్డు మెంబర్ అమర్లపూడి సురేష్, అంతోని, అనసూర్య, లక్ష్మీదేవి, కస్తూరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో శ్రమదాన కార్యక్రమాలు

**ఏన్కూరు, అక్టోబర్ 1(విజయం న్యూస్):** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్వచ్ఛభారత్(గ్రామీణ్) ఆధ్వర్యంలో స్వచ్ఛత కోసం శ్రమదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా రోడ్ల వెంట ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, సర్పంచ్ చిర్రా రుక్మిణి, దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ, ఉప సర్పంచ్ వేముల రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



**ఏన్కూరు, అక్టోబర్ 1(విజయం న్యూస్):** సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు, విద్యారంగ సమస్యలు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. కేజీ నుంచి పీజీ విద్య, నిరుద్యోగ భృతి తదితర హామీలను ప్రభుత్వం విస్మరించిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సమస్యలు పరిష్కారం అవుతాయని నాగేశ్వరరావు అన్నారు. ఈ సమావేశంలో నాగరాజు, అభి యాదవ్, హరీష్, పవన్, కిషోర్, రామకృష్ణ, తేజ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# టిఎల్ పేటలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

**ఏన్కూరు, అక్టోబర్ 1(విజయం న్యూస్):** మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో ఆదివారం రాత్రి గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. టిఎల్ పేట బైపాస్ రోడ్డు సమీపంలో కొలువుదీరిన గణనాథునికి 13 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశారు. బాణాసంచా కాలుస్తూ, నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని యువకులు, మహిళలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. జై గణేష్ మహారాజ్ కి జై, గణపతి బప్పా మోరియా, జై జై గణేశా బై బై గణేశ అంటూ నిమజ్జనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరవింద్ యూత్ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధైర్యపడకండి..నేనున్నా



(మొదటిపేజీ తరువాయి..)

(కూసుమంచి-విజయంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎవరు భయాందోళన చెందోద్దు.. బెదిరింపులు, భయపెట్టడం అన్ని ఇంకో రెండు నెలలే.. ఆ తరువాత అధికారం మనదే.. అందరి ఆటలను కట్టిపడేస్తాం.. గేట్లు కూడా ముట్టనిచ్చేది లేదు.. ఎవరు ఆదైర్యపడోద్దు.. అందరికి అండగా ఉంటానని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసానిచ్చారు. కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో కాంగ్రెస్ ఇంటింట ఓదార్పు యాత్ర చేపట్టారు. జీళ్ళచెరువు గ్రామానికి వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. మోటర్ సైకిళ్లతో ర్యాలీ చేపట్టారు. అనంతరం గ్రామంలో ఇటీవలే కొంతమంది అనేక కారణాల ద్వారా చనిపోగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పలు కుటుంబాలను పరామర్శించి అర్థిక చేయూతనందించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సురబీ అయోధ్యను పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. గ్రామంలో జరుగుతున్న పరిస్థితులను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న కార్యకర్తలందరు, నాయకులకు ఒక్కటే చెబుతున్న ఎప్పుడు అధికారం ఒక్కరికే ఉండదు.. అధికారం ఎవరాబ్బా సొత్తుకాదు..ఎప్పుడు చికటీ ఉండదు..కచ్చితంగా తెల్లవారాల్సిందే.. అది ఎన్నో రోజులు ఉండదు.. మనకు రెండు నెలల్లో మన కంట్లో వెలుగులు రావడం ఖాయం. ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయం.. అప్పుడు చూస్తాం మనసంగతేంటో..? అప్పటి వరకు బెదిరించిన, అదిరించిన ఒపిక పట్టండి.. సమన్వయం పాటించడండి అంటూ సూచించారు. ప్రజలు కూడా కొన్ని ఆలోచించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. పేదప్రజలకు బతుకు చూపించిన, పేదలకు అద్భుతమైన పథకాలను అందించిన ఇందిరమ్మ రాజ్యం కావాలా..?



రాష్ట్ర సంపదను ఒక కుటుంబానికే పరిమితం చేసి దోచుకోవడం, దాచుకోవడం చేసే ఇంటిరాజ్యం కావాలా..? ఆలోచించుకోవాలని సూచించారు. దోపిడి చేస్తున్న దొరల పాలన కావాలా..? పేదల కోసం, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరమ్మ పాలన కావాలో ప్రజలు ఆలోచించుకుని నిర్ణయం తీసుకోవాలన్నారు. గడిచిన 10ఏళ్లలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసిందో..? కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలను అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామిలకంటే..ఉత్తుత్తి హామిలే అమలుకు నోచుకుంటాయని, ప్రకటించిన పథకాలకు పావలాకే పరిమితమవుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించిందని, ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో ఈ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామినిచ్చారు. కార్యకర్తలు, నాయకులు కూడా ప్రజలకు ఇదే చెప్పాలని, ప్రజలకు అవగాహణ కల్పించాలని సూచించారు. కార్యకర్తలందరికి అండగా ఉంటానని, ప్రజలందరికి భరోసాగా ఉంటానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ పర్యటనలో పొంగులేటి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, బీరోలు సోసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, రామసహాయం వెంకట్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, మండల నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, పెంట్ర అంజయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, బెల్లంకొండ కిరణ్ కుమార్, అంజిరెడ్డి, తుపాకుల వెంకన్న, భారీ వీరభద్రం, మీరా, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, గ్రామశాఖ అధ్యక్షుడు కత్తిశ్యామ్, మద్దెల ఉపేందర్, యువజన నాయకుడు ఐతగాని ప్రభాకర్, ఐతగాని రాంగోపాల్, నాగేశ్వరరావు,రంగయ్య, కాసాని వెంకన్న, దంతాల శ్రీనివాస్, పెంట్ర ప్రసాద్, నరేష్, వీరబాబు, నాగేశ్వరరావు, వార్డు సభ్యులు అయితగాని రంగయ్య, గోపిరజని,లక్ష్మణ్, వీరభద్రం, రామనాదం, ఐ.పుల్లయ్య, మొక్కరాము, ఐ.సైదులు, కత్తి సత్యం, బేజవాడ శ్రీకాంత్, సురబీ వెంకటేశ్వర్లు, కిషోర్, గురువులు, పెంట్ర ఉపేందర్, పెంట్ర వెంకన్న,రిక్కి, అంబాల శ్రీనివాస్, అంబాల ఉపేందర్,ఐ.రామస్వామి, అంబాల వీరబాబు, కత్తి సత్యం, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# 27 బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అర్థిక చేయూత



## పరామర్శించిన ఎమ్మెల్యే సతిమణి విజయమ్మ

(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి మండలంలోని కూసుమంచి, జీళ్ళచెరువు గ్రామంలో సుమారు 27 మంది బాధిత కుటుంబాలకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అర్థిక చేయూతనందించారు. ఆదివారం ఆయా గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సతిమణి విజయమ్మ వెళ్లి వారిని పరామర్శించి, వారికి అర్థిక చేయూతనందించారు. జీళ్ళచెరువు గ్రామంలో ఓలేటి పార్వతమ్మ, దొంతగాని పుల్లయ్య, మోడం పెద్ద వెంకటేశ్వర్లు, మండవ నాగమ్మ, పూతరబోయిన రాములమ్మ, తోట బాబు,మల్లం దర్గయ్య,మాదూరి రాంబ్రహ్మం, లింగబోయిన కనకమ్మ, ముద్రబోయిన వెంకట నరసమ్మ, పోతనబోయిన హనుమంతు, మొక్క ఉపేందర్, మామిళ్ళపల్లి సక్కుబాయమ్మ, రాధాకృష్ణ, కొండ నాగయ్య, బొమ్మగాని పుల్లయ్య, బుర్లె రాజేశ్వరరావు, మండవ బుడ్డయ్య, వెంకటేశ్వర్లు, బొమ్మగాని కౌసల్య తురకగూడెం గ్రామంలో కొమ్ము నాగమ్మ కూసుమంచి పోలిశెట్టి లింగయ్య, జ్యోతుల అవినాష్, కంది భద్రకాళి,గడ్డం కృష్ణమూర్తి, గారనే జానకమ్మ, కందుల కూరేష్ కుటుంబాలను పరామర్శించి ఓదార్చించి మనోధైర్యాన్ని కల్పించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ ఈ 27 కుటుంబాలుకు, ఇటీవల యాక్సిడెంట్ కి గురైన జీళ్ళచెర్వు గ్రామానికి చెందిన గుండమాల తిరుపతయ్యను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కొండా సత్యం, చెన్నామోహన్, ఎంపీటీసీ అంబాల ఉమా, జడ్పీటీసీ ఇంటూరి బేబి, గ్రామస్థులు తదితరులు హాజరైయ్యారు.



# జడ్పీచైర్మన్ కమల్ రాజుకు మాతృవియోగం

## కరుణమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ చైర్మన్ లింగాల కమల్ రాజుకు మాతృవియోగం జరిగింది..ఆయన తల్లి లింగాల కరుణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వైరా నియోజకవర్గం కొస్టాల గ్రామంలోని వారి నివాసంలో మృతి చెందారు. ఆమె చనిపోవడంతో లింగాల కమల్ రాజు కుటుంబం దిగ్భ్రాంతికి లోనైయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పోన్లో సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వైరా నియోజకవర్గం కొస్టాల గ్రామంలోని వారి నివాసంలో ఉంచిన ఆమె పార్థివదేహాన్ని సందర్శించి ఆమె భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుమారులు లింగాల కమల్ రాజ్, లింగాల రవి కుమార్ కుటుంబాలను కలిసి ఓదార్చారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఆర్జేసీ కృష్ణ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు.

# పార్టీని నడపలేని దద్దమ్మ రాహుల్ గాంధీ



(మొదటిపేజీ తరువాయి..)

స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నడుమ రోడ్ షో చేస్తూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మండలంలోని గ్రామాల్లో జరిగిన అభివృద్ధిపై రూపొందించిన ప్రగతి నివేదిక పాంప్లేట్ ను ఆవిష్కరించారు. చిమ్మపుడి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.85లక్షలతో 16 సీసీ రోడ్లు, 3 సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఎస్డీఎఫ్ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. సీఎస్ఆర్ ట్రాన్స్ కో నిధులు రూ.12 లక్షలతో రెండు డొంక రోడ్లను విస్తరించి అభివృద్ధి చేసిన మట్టి రోడ్లను ప్రారంభించారు. సుడా నిధులు రూ.3.50 లక్షలతో ఎర్పాటు చేసిన హై-మాస్ట్ లైట్స్ ను ప్రారంభించారు. కోటపాడు గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన రెండు సీసీ సైడ్ డ్రైన్లు, ఒక సీసీ రోడ్డును ప్రారంభించారు. సీఎస్ఆర్ ట్రాన్స్ కో నిధులు రూ. 17లక్షలతో రెండు డొంక రోడ్లను మట్టి రోడ్లుగా విస్తరించి అభివృద్ధి చేసిన రోడ్లను వారు ప్రారంభించారు. రూ.40 లక్షలతో నిర్మించనున్న బ్లాక్ టాప్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుడా నిధులు రూ.3.50 లక్షలతో గ్రామ సెంటర్ లో ఎర్పాటు చేసిన హై మాస్ట్ లైట్స్ ను ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.62లక్షలతో నిర్మించిన 13-సీసీ రోడ్స్ లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కేసీఅరే మనకు గ్యారెంటి.. బీఆర్ఎస్ ప్రభుత్వమే మనకు వారెంటీ అని అన్నారు. అమ్మకు అన్నమే పెట్టడు కానీ చిన్నమకు మాత్రం బంగారు గాజులు చేపిస్తడంట.. అయితదా..అని ప్రశ్నించారు. 75 సంవత్సరాల భారతదేశంలో ఎక్కువ పర్యాయాలు పాలించింది కాంగ్రెస్ కాదా.. ఎం చేశారు ఇప్పటి వరకు. ఎందుకు గ్రామాలు అస్తవ్యస్తంగా ఉన్నాయో చెప్పాలని ప్రశ్నించారు. మండలంలో ప్రతి పథకం ద్వారా నిధులు కుమ్మరించి అభివృద్ధి చేశామని తెలిపారు. గ్యారెంటిలు, వారెంటిలు ఇస్తాం అని చెప్పి ప్రజలను మోసం చేసింది చాలు అని వారికి అర్థం అయ్యేలా చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24



గంటల కరెంట్ ఇస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ ఆయన అంటాడు రేవంత్ రెడ్డి 3 గంటలు చాలు అని.. అయితదా.. మూడు గంటల్లో పారుతదా ఎకరం భూమి.. తలతిక్క మాటలు చెప్పే వాళ్ళను మీరు కచ్చితంగా అడగాలి మీరు. ఒక్క కోటపాడు గ్రామంలోని రూ.8.14కోట్లు ఇచ్చినం. ఇవి ఢిల్లీ నుండి రాహుల్ గాంధీ దగ్గర తీసుకొచ్చిన నిధులు కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులు. రఘునాథ పాలెం మండలంలో ఇప్పటి వరకు రూ.350కోట్లు ఇచ్చి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసినం. ఇప్పుడే మండలంలోని 22 గ్రామాలలో రోడ్ల కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.3కోట్లు మంజూరుకు సంబందించి జిఓ వచ్చింది. త్వరలో ఆయా నిధులు మండలంలోని ఆయా గ్రామాలకు కేటాయించి మరిన్ని రోడ్లు వేస్తామని స్పష్టం చేశారు. మీరేం చేశారు ఇప్పటివరకు. ఎన్నికలు వచ్చేసరికి ఇప్పుడు గుర్తొచ్చిందా మీకు. కేసీఅర్ గారు 2వేల పెన్షన్ ఇస్తుంటే కాంగ్రెస్ రూ.4 వెలు ఇస్తాం అంటున్నారు.. ఇన్నాళ్లు ఎం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇవ్వలేని వాడు తెలంగాణలో ఇస్తారా..? మీరు ప్రభుత్వంలో ఉన్నపుడు ఎం చేశారు.. గ్రామాల అభివృద్ధి కోసం ఎం చేశారు... తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు.. ఇప్పుడు తగుదునమ్మా అంటు దండాలు దస్కాలు పెట్టీ వస్తారు.. పుట్టగతులు లేని కాంగ్రెస్ పార్టీ, ప్రజలు చిత్కరించిన కాంగ్రెస్ మళ్ళీ వస్తుందన్నారు. ఆ దద్దమ్మలు బీఆర్ఎస్ శ్రేణులు గెట్టిగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. పార్టీని సక్కగా నడపలేని దద్దమ్మ రాహుల్ గాంధీకి ఇచ్చిన అధ్యక్ష పదవి మల్లికార్జున కి ఇచ్చిన ఈయనా మనకు చెప్పేదని విమ్మర్శించారు. వారంటి లేని.. గ్యారెంటి లేని పార్టీల పిట్ట అరుపులు, ఉడత ఊపులు ఇక్కడ కాదు.. వాళ్లకు ఏది చేత కాదని దుయ్యబట్టారు. ఎవరిని ఎడగనివ్వరు. ఒకడు పంచ లాగుతారు.. ఒకడు ప్యాంటు లాగుతాడు.. వీళ్ళా మనకు ఇచ్చేది గ్యారెంటని విమ్మర్శించారు. ఆచరణ సాధ్యం కాని అమలు చేయలేని పార్టీలు దొంగ హామీలు ఇవ్వడం తేలికే.. వాటిని అమలు చేయాలంటే కేసీఅర్ లాగా దమ్ము, ధైర్యం ఉండాలని పిలుపునిచ్చారు. మండలంలోని బీఆర్ఎస్ చేసిన అభివృధిని చుసి ప్రతి గ్రామంలో ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేయాల్సిన అవసరం ఉంది. గడచిన నాలుగేళ్లలో నా భార్యా పిల్లలు తీసుకుని కనీసం సినిమాకు కూడా పోలే.. పట్టు మని నాలుగు రోజులు విశ్రాంతి తీసుకున్న దాఖలాలు లేవు. ఇక్కడ కేవలం ఇద్దరి కడుపు నొప్పిని ప్రజలకు అంటగడతారా..? మీకు కేసీఅర్ గారు ఎం తక్కువ చేశారు..? మీ రాజీనామా పత్రంలో నాకు సహకరించిన బీఆర్ఎస్ పార్టీకి ధన్యవాదాలు అని రాశారు.. పార్టీ మీకు సహకరిస్తే ఎవరైనా రాజీనామా చేస్తారా..? సహకరించకపోతే కదా రాజీనామా చేయాలన్నారు. ఇదేం వింత పోకడనో అర్దం కాలేదు.. పార్టీలో మీకు ఇన్ని అవకాశాలు కల్పించి, ఓడిపోయినప్పటికి నిన్ను మంత్రిని చేసిన కేసీఅర్ గారు నాడు దేవుడు అయ్యాడు.. పార్టీ టికెట్ ఇవ్వకపోయే సరికి దయ్యం అయ్యాడా..? అని ప్రశ్నించారు. ఇలాంటి వారిని ప్రజలు తరిమి కొట్టాలి.. ఇన్నాళ్లు ఏమైపోయారు మీరంతా.. ఇప్పుడు దండాలు పెట్టుకుంటు వస్తున్నారు. వారిని ప్రజా క్షేత్రం నుండి తరిమికొట్టాలన్నారు. మనం బీఆర్ఎస్ పార్టీని కలిసి కట్టుగా జట్టు కట్టి కేసీఅర్ హ్యాట్రిక్ కొట్టే విధంగా పని చేసి గెలిపించుకోవాలి.

# ఖమ్మం నగరాన్ని అభివృద్ధికి గుమ్మంగా తీర్చిదితాం

- **నగర ప్రజల అవసరాలకనుగుణంగా పనిచేస్తున్నా**
- **రూ. 1.47 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి**



**ఖమ్మం అక్టోబరు1(విజయంన్యూస్):**

ఖమ్మం నగరాన్ని అభివృద్ధికి గుమ్మంగా తీర్చిదిద్దామని, నగర ప్రజల అవసరాలకనుగుణంగా ప్రతి డివిజన్లో రహదారులు, డ్రైన్లు, పార్కులు, జంక్షన్లు, సెంట్రల్ లైటింగ్, ఏర్పాటు చేసి అభివృద్ధి పర్చడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పలు డివిజన్లలో రూ.1.47 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 18వ డివిజన్ శ్రీరామ్ హిల్స్ నందు రూ.20 లక్షలతో విడిఎప్ టెక్నాలజితో నిర్మించిన సీసీ రోడ్స్ను, ఓపెన్ జిమ్, మున్సిపల్ సాధారణ నిధులు రూ.32.96లక్షలతో ఎర్పాటు చేసిన పార్క్ ను మంత్రి పారంభించారు. 18వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం.10లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 31 వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్ నందు సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్స్ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ నిధులు రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ప్రజల విజ్ఞప్తి మేరకు ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. కనీసం నడవడానికి కూడా సరైన రోడ్డు మార్గం లేని పరిస్థితుల నుండి నేడు అన్ని ప్రధాన రహదారులు విస్తరించి సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్లు ఎర్పాటు చేసి, అన్ని గల్లీలలో అత్యాధునిక టెక్నాలజీతో నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మించి ప్రజా రవాణాను మెరుగు పరచడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి ముందు సీసీ డ్రైన్ లతో పాటు సీసీ రోడ్లు నేడు ఉన్నాయని, వీటితో పాటు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందించడం జరిగిందన్నా రు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్, కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణా రావు, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఎసిపి గంటా వెంకట్రావు, జి శ్రీనివాస్, కాటా సత్యనారాయణ బాబ్జీ, కమర్తపు సరిత, సుజాత, రైస్ మిల్లర్లస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వర రావు, తోట ఉమరాణి వీరబద్రం, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, మేడారపు వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, రమాదేవి, దండగల రాంబాబు, వేముల వీరయ్య, వల్లేపు భద్రం, తమ్మిశెట్టి గోవింద్, వల్లెపు శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

